# సాంప్రదాయక పరిజ్ఞానం

## పదజాలం, నిర్వచన, వివరణ



# సాంప్రదాయక పరిజ్ఞానం, పదజాలం నిర్వచన, వివరణ

జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ
చెన్నై

తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య మండలి
హైదరాబాద్

సంకలనం :

**డాక్టర్ బి. అండ్రూస్**

జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ

## చట్టబద్ధ హెచ్చరిక

ఈ పత్రంలో సమకూర్చిన సమాచారానికి నిర్దేశాలు, ఆధారాలను సమకూర్చేందుకు అన్ని జాగ్రత్తలను తీసుకోవడమయింది. ఏదేని లేపం లేదా తప్పు దొర్లినట్లయితే అది పూర్తిగా ఉద్దేశరహిత, అప్రధానమయినదిగా ఉంటుంది. ఈ పత్రంలో సమకూర్చిన సమాచారం. ఎన్‌బిఏ యొక్క అభిప్రాయం, దృక్పథం లేదా సమర్థనగా భావించరాదు.

**ముద్రణ:**

**గాయత్రి గ్రాఫిక్ పాయింట్**

బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ – 500044.

సెల్: 9246272581, 040–66772580



# కృతజ్ఞతలు

ఈ ప్రమాణపత్రాన్ని సంకలనం చేయడానికి నాకు అవకాశం కల్పించిన జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ చైర్మన్ డాక్టర్ బాలకృష్ణ పీసుపాటి గారికి నా కృతజ్ఞతలు. ఆయన అందించిన ప్రోత్సాహం, సకాలంలో మార్గనిర్దేశనం నాకు ఎంతో దోహదపడింది.

జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ కార్యదర్శి శ్రీ సి. అచలేందర్ రెడ్డి, ఐ.ఎఫ్.ఎస్. గారు అందించిన మార్గదర్శనం, తోడ్పాటుకు నా ప్రత్యేక ధన్యవాదాలు.

ఈ ప్రమాణ పత్రాన్ని ఖరారు చేయడంలో నిరంతరం మద్దతును, సహాయాన్ని అందించినందుకు డాక్టర్ కబీర్ ఎస్. భవికట్టె, డాక్టర్ సునీత ఎం. సుబ్రమణియన్ గార్లకు హృదయపూర్వక ధన్యవాదాలు.

తుదిగా, ఈ ప్రమాణపత్రి డిజైన్, లేఅవుట్ రూపకల్పనలో సహాయ పడిన శ్రీ డి. ముత్తుకుమరన్ గారికి నా ధన్యవాదాలు.

# ముందుమాట

భారతదేశంవంటి దేశంలో జీవవైవిధ్య సంరక్షణ, సుస్థిర నిర్వహణ అంశాలలో జీవ వనరుల సాంప్రదాయక పరిజ్ఞానం, సహసంబంధ పరిజ్ఞానాల పాత్ర, ఔచిత్యం చాలా విస్తృతమైనది. ముఖ్యమైనది. మన వనరులను నియంత్రించడంలో ప్రస్తుత, భవిష్యత్తు సామర్థ్యాలను సాకారం చేసుకోవడంలో అట్టి పరిజ్ఞాన ప్రాముఖ్యతను దేశంలోని అనేక చట్టాలు, విధానపరమయిన ప్రణాళికలు, కార్యాచరణకార్యక్రమాలలో విపులంగా పొందుపర్చడమయింది.

విభిన్న రంగాలు, భాగస్వామ్య సమూహాలకు విషయాంశంగా వున్నందున సాంప్రదాయక పరిజ్ఞాన దృక్పధాన్ని వివరించడం, పదాలు, పదజాలాలను విశదీకరించడం, సాంప్రదాయక పరిజ్ఞానానికి సంబంధించిన కీలక అంశాలపై దృష్టిని కేంద్రీకరించడం చాలా ముఖ్యమైనది. సాంప్రదాయక పరిజ్ఞాన కీలక పదాలు, పదజాలాలు, దృక్పధాలను వివరించేందుకు వినియోగదారు అనుకూల సంకలనాన్ని తయారు చేసే జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ప్రస్తుత ప్రయత్నం జీవవైవిధ్య చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు పర్చడానికై సాంప్రదాయక పరిజ్ఞానం సంబంధిత అంశాల పట్ల విస్తృత అవగాహనను, సమ్మిళిత విధానాన్ని కల్పించే ఒక చర్యగా ఉంది.

చెన్నై,
ఆగష్టు, 2013

**డాక్టర్ బాలకృష్ణ పీసుపాటి**
ఛైర్మన్, ఎన్.బి.ఏ



# సాంప్రదాయక పరిజ్ఞానం పదజాలం నిర్వచన, వివరణ

## వినియోగం

పరిశోధన ఉద్దేశంతో లేదా వాణిజ్య వినియోగం కోసం లేదా జీవసర్వే, జీవ వినియోగం కోసం జాతీయ అధికార పరిధిలోపు జీవన వనరులు లేదా వాటికి సంబంధించిన సహసంబంధ పరిజ్ఞానాన్ని పొందడం.[1]

## ఒప్పందం

ఒక బాధ్యత, లేదా పరస్పర బాధ్యతతో నిర్వహించాలనే ఉద్దేశంతో కొంత ఆస్తి, హక్కు లేదా ప్రయోజనాల బదిలీని గౌరవిస్తూ ఇద్దరు లేక అంతకంటే ఎక్కువమంది ఏకీభవిస్తూ తెలియజేసిన సమ్మతి.[2] ఉదాహరణకు బెర్కిలిలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం ముస్ముందు రాదగ్గ ఎయిడ్స్ నిరోధక ఔషదం ప్రొస్టేరేషన్ కోసం దేశీయ మామాల చెట్టు నుండి జన్యువు వేరు చేయడానికి, ఔషధం విక్రయం ద్వారా వచ్చే ఏవేని రాయల్టీలను సామోవా ప్రజలతో పంచుకోవడానికి సామోవా ప్రభుత్వంతో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

## సహసంబంధ సంప్రదాయక పరిజ్ఞానం

జన్యుసంబంధ వనరుల సంరక్షణపై ఉద్దేశాలు, సూత్రాలకు సదృశ లక్ష్య దేశాల తోడ్పాటు, “జన్యుసంబంధ వనరుల సంరక్షణపై ప్రాథమిక ముసాయిదా నిబంధనలు” (డాక్యుమెంటు డబ్ల్యుఐపిఓ / జిఆర్‌టికెఎఫ్ / ఐసి / 19 / 11) అనే ప్రమాణపత్రం 1(2)(ఎ) నిబంధనలో “సహసంబంధ సాంప్రదాయ పరిజ్ఞానం”కు ఈ క్రింది నిర్వచనాన్ని సమకూర్చింది. “విజ్ఞానం అంటే ఒక తరం నుండి మరొక తరానికి వ్యాప్తి

1. ఎబిఎస్ పదజాలం నిర్వచన, వివరణ, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఎన్‌బిఏ) భారతదేశం (2013).
2. బ్లాక్, హెచ్‌సి 1968 బ్లాక్స్ లా డిక్షనరీ, రివైజుడు పోర్తు ఎడిషన్, పబ్లిషర్స్ ఎడిటోరియల్ స్టాఫ్, సెయింట్‌పాల్, మిన్నె, వెస్ట్ పబ్లిషింగ్ కంపెనీ, యుఎస్ఎ, పుట-89.

చెందుతూ ఉమ్మడిగా భద్రపర్చబడి ఒక సాంప్రదాయ సందర్భంలో క్రియాశీలంగా అభివృద్ధి చెందుతున్నది అని అర్థం. అయితే ఇది ప్రత్యేక నైపుణ్యాలకే పరిమితం కాకుండా జన్యుసంబంధ వనరుల మనుగడకు సంబంధించినట్టి నైపుణ్యాలు, ఆవిష్కరణలు, ఆచరణలు, విద్యలు చేరి వుంటాయి."[3]

## లబ్ధిదారులు

ఈ పదానికి ప్రపంచవ్యాప్తంగా ఆమోదించిన నిర్వచనం ఏదీ లేదు. అయితే అనేక మంది భాగస్వాములు సాంప్రదాయ పరిజ్ఞానం, సాంప్రదాయ సాంస్కృతిక వ్యక్తీకరణలు అనేవి సాధారణంగా ఉమ్మడిగా సృష్టించిన, కలిగి వున్న వాటికి సంబంధించినవి, అందువల్ల ఈ పదార్థంపై ఏవేని హక్కులు, ప్రయోజనాలు వ్యక్తులకు కాకుండా సమాజాలకు నిహితమై వుంటాయని వివరించారు. కొన్ని సందర్భాలలో సాంప్రదాయక వైద్యులు వంటి వ్యక్తులు, సాంప్రదాయ పరిజ్ఞానం లేదా సాంప్రదాయ సాంస్కృతిక వ్యక్తీకరణల హక్కుదారులుగా, సంరక్షణ లబ్ధిదారులుగా ఉండి వుండవచ్చు.

## ప్రయోజన హక్కుదారులు

అంటే జీవ వనరులు, వాటి అనుబంధోత్పత్తుల సంరక్షకులు, అట్టి జీవ వనరుల వినియోగం, వర్తింపులో సహసంబంధం గల ఆవిష్కరణలు, పద్ధతులకు సంబంధించిన పరిజ్ఞానం, సమాచారం సృష్టికర్తలు, హక్కుదారులు అని అర్థం.[5]

3. మేధోసంపత్తి, జన్యు వనరులు, సాంప్రదాయ పరిజ్ఞానం మరియు సాంప్రదాయ సాంస్కృతిక వ్యక్తీకరణలకు సంబంధించి ముఖ్యపదాల పదకోశం, మేధోసంపత్తి, జన్యువనరులు సాంప్రదాయ పరిజ్ఞానం, జానపద విజ్ఞానంపై అంతర్ ప్రభుత్వాల కమిటీ, డబ్ల్యుఐపిఓ / జిఆర్‌టికెఎఫ్/ఐసి/25/ ఐఎస్ఎఫ్/7, అనుబంధం, పుట–2

4. మేధోసంపత్తి, జన్యు వనరులు, సాంప్రదాయ పరిజ్ఞానం, సాంప్రదాయక సాంస్కృతిక వ్యక్తీకరణలకు సంబంధించిన ముఖ్యపదాల పదకోశం, మేధోసంపత్తి, జన్యువనరులు, సాంప్రదాయక పరిజ్ఞానం, జానపద విజ్ఞానంపై అంతర్ ప్రభుత్వాల కమిటీ, డబ్ల్యుఐపిఓ/జిఆర్‌టికెఎఫ్/ ఐసి/25/ఐఎన్ఎఫ్/7, అనుబంధం, పుట–2

5. 2002 జీవవైవిధ్య చట్టంలోని 2(ఎ) విభాగం (భారతప్రభుత్వం)

## ప్రయోజన పంపకం

సంబంధిత స్థానిక సంస్థలు, ప్రయోజన హక్కుదారులు, అట్టి ఆమోదం కోసం దరఖాస్తు చేస్తున్న వ్యక్తి మధ్య పరస్పర అంగీకార నియమ నిబంధనల కనుగుణంగా వినియోగించుకొనిన జీవ వనరులు, వాటి అనుబంధోత్పత్తులు, వాటి వినియోగం, వర్తింపులతో సహసంబంధం గల ఆవిష్కరణలు, పద్ధతులు, వాటికి సంబంధించిన పరిజ్ఞానం వినియోగం ద్వారా సమకూడిన ప్రయోజనాలను (ఆర్థిక, ఆర్థికయేతర) న్యాయోచితంగా పంచుకోవడం.[6] జీవవైవిధ్య చట్టం ప్రకారం ప్రయోజనాలను ఈ క్రింది విధంగా పంచుకోవచ్చు.

ఎ) మేధోసంపత్తి హక్కులకు ఉమ్మడి యాజమాన్యత హక్కును మంజూరు చేయడం.

బి) సాంకేతిక పరిజ్ఞానం బదిలీ.

సి) ప్రయోజన హక్కుదారులకు చక్కటి జీవన ప్రమాణాలను సమకూర్చగలిగే ప్రాంతాలలో ఉత్పత్తి, పరిశోధన అభివృద్ధి యూనిట్లను ఏర్పాటు చేయడం.

డి) జీవ వనరులు, జీవ-సర్వే, జీవ వినియోగం అంశాలలో పరిశోధన, అభివృద్ధి అంశాలపై భారతీయ శాస్త్రవేత్తలు, ప్రయోజన హక్కుదారులు, స్థానిక ప్రజలతో సంఘం ఏర్పాటు.

ఇ) ప్రయోజన హక్కుదారులకు సహాయం అందించడానికి వెంచర్ కాపిటల్ ఫండ్‌ను ఏర్పాటు చేయడం.

ఎఫ్) ప్రయోజన హక్కుదారులకు ఆర్థిక, ఆర్థికయేతర ప్రయోజనాల చెల్లింపు.[7]

జీవ సాంస్కృతిక సామాజిక శిష్టాచార నియమావళి (ప్రోటోకాల్స్ - సామాజిక వర్గాలు, వారి స్థానిక సంస్థలు తమ విలువలు, ఆచార నిబంధనలు, సాంప్రదాయక

6. 2002, జీవవైవిధ్య చట్టంలోని 21 (1 & 2)వ విభాగం (భారతప్రభుత్వం)

7. ఎబిఎస్ పదజాలం నిర్వచన, వివరణ, జాతీయ జీవవైవధ్య ప్రాధికార సంస్థ (ఎన్‌బిఏ) భారతదేశం (2013)

సంస్థల కనుగుణంగా స్వీయ నిర్ణయహక్కును స్థిరీకరించు కోవడానికి వీలుకల్పించే సామాజిక మార్గదర్శన, హక్కు ఆధారిత అధికార పత్రాలు.[8]

## జీవవైవిధ్య వారసత్వ స్థలం (బిహెచ్ఎస్)

విశిష్టమయిన, జీవావరణపరంగా సున్నిత పర్యావరణ వ్యవస్థలు గల ప్రాంతాలు. అవి సుసంపన్నమయిన జీవవైవిధ్యాన్ని కలిగి ఉండి భౌగోళిక, తీరప్రాంతం, దేశీయజలాలు, సముద్రజలాల్లో వ్యాపించి వుంటాయి.[9] ప్రకటించిన కొన్ని జీవవైవిధ్య వారసత్వ స్థలాలకు ఉదాహరణలుగా కర్నాటకలోని నల్లూరు చింతచెట్టు, హగ్రేకన్‌లు ఉన్నాయి.

## జీవవైవిధ్య యాజమాన్య కమిటీ (బిఎంసి)

భారతదేశ జీవవైవిధ్య చట్టం ప్రకారం ప్రతిస్థానిక సంస్థ తన ప్రాదేశిక అధికార పరిధిలోపు జీవవైవిధ్యానికి సంబంధించిన వనరుల ఉనికిని పరిరక్షించడం, భూజాతులు, జానపద రకాలు, పెంపుడు జంతువులు, జాతులు, సూక్ష్మజీవులు సంరక్షణ, జీవవైవిధ్యానికి సంబంధించిన పరిజ్ఞానాన్ని కాలక్రమంలో నమోదు చేయడంతో సహా జీవవైవిధ్య సంరక్షణ, సుస్థిర వినియోగం, ప్రమాణపత్ర రచన అంశాలను పెంపొందించే ఉద్దేశం కోసం బిఎంసిలను ఏర్పాటు చేస్తాయి.[10] ఎన్‌బిఏ 2013 జూన్ నాటికి 32, 210 బిఎంసిలను ఏర్పాటు చేయడానికి ఎస్‌బిబిలకు సదుపాయాలను కల్పించింది.

## జీవావరణవైవిధ్యం / జీవవైవిధ్యం

అన్ని ఉత్పత్తి స్థానాల నుండి జీవులలో గల విభిన్నత, వాటికి సంబంధించిన జీవావరణపరమయిన సంక్లిష్టతలు. ఇందులో జీవావరణ వ్యవస్థలలోని జాతులలోను,

8. జొనాస్, హెచ్.శ్రుమ్.హెచ్ మరియు భవికట్టే. కె (2010) జీవ సాంస్కృతిక సామాజిక ప్రోటోకాల్స్, సంరక్షణ బహుత్వవాదం, విధాన నిర్ణయ విషయాలు 17 ఐయుసిఎన్ & సిఇఇ ఎస్‌పి.

9. http://nbaindia.org/uploaded/ut/Final%20BHS%20guidelines%20 approved % 20 in %20 the%2019th%20 Authority. Pdfhttp://nbainida.org/uploaded/ut/Final%20 BHS%20 guidelines%20approved%20in%2019th%20Authority.pdf

10. 2002 జీవవైవిధ్య చట్టంలోని 41(1)వ విభాగం (భారతదేశ ప్రభుత్వం)

విభిన్న జాతుల మధ్య వైవిధ్యమూ చేరి వుంటుంది.[11]

## జీవావరణపదార్థం

జీవ సాంకేతిక విజ్ఞాన ఆవిష్కరణల చట్టబద్ధ సంరక్షణపై యూరోపియన్ యూనియన్ ఉత్తరువులో ఈ పదాన్ని "జన్యు సంబంధ సమాచారాన్ని కలిగి, దానంతట అదే పునరుత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉన్న లేదా ఒక జీవావరణ వ్యవస్థలో పునరుత్పత్తి అవుతున్న పదార్థం" అని నిర్వచించడమయింది.[12]

## జీవవనరులు

అంటే మొక్కలు, జంతువులు, సూక్ష్మజీవరాశులు, లేదా వాటి భాగాలు, వాటి జన్యు సంబంధ పదార్థాలు మరియు వాస్తవిక లేదా సంభావ్య వినియోగం లేదా విలువతో అనుబంధోత్పత్తులు (విలువ ఆధారిత ఉత్పత్తులు మినహా) అని అర్థం. ఇందులో మానవ జన్యు సంబంధ పదార్థం చేరి వుండదు.[13]

## జీవచౌర్యం

యజమానులు లేదా స్థానిక ప్రజలు లేదా ప్రభుత్వం నుండి ముందస్తు సమాచార సమ్మతి లేకుండా జీవ వనరులను వినియోగించుకోవడం.[14]

---

11. 2002 జీవవైవిధ్య చట్టంలోని 2(బి)వ విభాగం (భారత ప్రభుత్వం)

12. మేధో సంపత్తి, జన్యు వనరులు, సాంప్రదాయక పరిజ్ఞానం, సాంప్రదాయక సాంస్కృతిక వ్యక్తీకరణలకు సంబంధించిన ముఖ్యపదాల పదకోశం మేధోసంపత్తి, జన్యుసంబంధ వనరులు, సాంప్రదాయక పరిజ్ఞానం, జానపద విజ్ఞానం, డబ్ల్యుఐపిఓ/జిఆర్‌టికెఎఫ్/ ఐసి/25/ఐఎన్ఎఫ్/7, అనుబంధం, పుట–3.

13. 2002 జీవవైవిధ్య చట్టంలోని 2(సి) విభాగం (భారతప్రభుత్వం)

14. బాలకృష్ణ, పి(2007) యుఎన్‌యు – ఐఎఎస్ పాకెట్‌గైడ్, జన్యు సంబంధ వనరుల వినియోగం, ప్రయోజన పంపకం, జీవ అన్వేషణ, ఐక్యరాజ్యసమితి విశ్వవిద్యాలయం – ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్డ్ స్టడీస్, జపాన్, పుట–11 & 12

## జీవ అన్వేషణ

జీవ అన్వేషణ, లేదా అన్వేషణ అనేది జీవావరణ మరియు / లేదా జన్యు సంబంధ పదార్థాన్ని, దాని నుండి పొందిన పరిజ్ఞానాన్ని శాస్త్రీయ మరియు / లేదా వాణిజ్య ఉద్దేశాల కోసం వర్తింపచేసే నిమిత్తం సేకరణ, పరిశోధన, వినియోగాన్ని సూచిస్తుంది. ప్రకృతిలో లభించే ఆర్థిక పరంగా విలువైన జన్యు మరియు జీవ రసాయన వనరుల శోధనకు జీవ అన్వేషణ పరిమితం చేస్తుంది.[15]

## జీవ సర్వే మరియు జీవ వినియోగం

వర్ణన, జాబితా పర్చడం, జీవ నిర్ధారణ అంశాలతో కలుపుకొని ఏదేని ఉద్దేశాల కోసం జీవావరణవనరుల జాతులు, ఉపజాతులు, జన్యువులు, భాగాలు, ఖండాల సర్వే లేదా సేకరణ.[16]

## జీవ సాంకేతిక విజ్ఞానం

జీవావరణ వ్యవస్థలు, సజీవ జీవరాశులు, వాటి ఉత్పత్తులు తయారు చేయడానికి లేదా మార్పు చేయడానికి ఉపయోగించే ఏదేని సాంకేతిక విజ్ఞాన అప్లికేషన్ అని అర్థం.[17]

## క్లియరింగ్ హౌస్ యంత్రాంగం

క్లియరింగ్ హౌస్ యంత్రాంగం (సిహెచ్ఎం) అంటే సమాచార మార్పిడి ద్వారా శాస్త్రీయ, సాంకేతిక సహకార సదుపాయాలను కల్పించే ప్రభుత్వ, భాగస్వామ్య సంస్థల ఒక ప్రపంచవ్యాప్త నెట్వర్కు.[18]

## క్రోడీకరించిన సాంప్రదాయక పరిజ్ఞానం

ఇది ఏదైనా ఒక విధానంలో చలామణిలో వున్న, వ్యవస్థీకృత, శ్రేణీకరించిన, వర్గీకరించబడిన పరిజ్ఞానంగా ఏదో ఒక క్రమానుగత నిర్మాణాత్మక రూపంలో గల సాంప్రదాయక పరిజ్ఞానాన్ని సూచిస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ)

15. ఐబిఐడి
16. 2002, జీవవైవిధ్య చట్టంలోని 2(డి) విభాగం (భారతప్రభుత్వం)
17. అంతర్జాతీయ జీవవైవిధ్య ఒప్పందంలోని 2వ నిబంధన (సిబిడి)
18. http://www.chm-cbd.net/accessed on 15/06/2013

సాంప్రదాయ ఔషదీయ బృందం ఔషదీయ పరిజ్ఞానాన్ని ఎ) పురాతన సంస్కృత గ్రంధాలలో వెల్లడిస్తున్న క్రోడీకరించిన వ్యవస్థ, బి) ఇప్పటికే టికె హక్కుదారులచే వెల్లడి చేయబడకుండా, ఒక తరం నుండి మరొక తరానికి మౌఖిక సంప్రదాయం ద్వారా వ్యాప్తి చెందుతున్న క్రోడీకరించని సాంప్రదాయ ఓషదీయ పరిజ్ఞాన వ్యవస్థగా ప్రత్యేకించింది.[19]

## సమిష్టి సాంప్రదాయక పరిజ్ఞానం

ఉమ్మడిగా అభివృద్ధిపర్చిన మరియు / లేదా దేశీయ లేదా స్థానిక వర్గానికి లేదా అట్టి ఒక సమాజంలోని వ్యక్తుల సమూహాలకు సమిష్టిగా చెందినదిగా పరిగణించిన టికె(ఊ)ను సూచిస్తుంది.[20]

## వాణిజ్య వినియోగం

ఔషధాలు, పారిశ్రామిక ఎంజైములు, ఆహారరుచులు, సువాసనలు, అలంకరణసామాగ్రి, రసాయనాలు, జిగుర్లు, రంగులు, జన్యు సంబంధ జోక్యం ద్వారా పంటలు, పశుసంపదను మెరుగుపర్చడానికి జన్యువుల వినియోగం వంటి వాణిజ్యపర వినియోగాలకు జీవ వనరులను వినియోగించడం అని అర్థం. అయితే ఇందులో వివిధ పద్ధతులు వ్యవసాయం ఉద్యానవనాలు, కోళ్ళ పరిశ్రమ, పాడిపోషణ, పశుసంవర్ధక లేదా తేనెటీగల పెంపకంలో సాంప్రదాయక లేదా వాడుక పద్ధతులు చేరి వుండవు.[21]

## సరుకులు

సరుకులు అంటే సాధారణంగా వాటి ఉత్పత్తి వ్యయాలు వర్తింపు అయ్యేలా నిర్ణయించిన ధరతో మార్కెట్‌లో విక్రయం కోసం ఉద్దేశించిన వస్తువులు, సేవలు అని అర్థం.[22]

---

19. సాంప్రదాయక పరిజ్ఞానాన్ని గుర్తించినట్టి వివిధ రూపాల జాబితా, సంక్షిప్త సాంకేతిక వివరణ, డబ్ల్యుఐపిఓ/జిఆర్‌టికెఎఫ్/ఐసి/17/ఐఎన్‌ఎఫ్/9 పుట-6 & 7
20. ఐబిఐడి, పుట-13
21. 2002 జీవవైవిధ్య చట్టంలోని 2(ఎఫ్) విభాగం (భారతప్రభుత్వం)
22. గణాంక పదజాలాల ఓఇసిడి పదకోశం (http://stats.decd.org/glossary/detail.asp?Id=1816)

## ఉమ్మడి ఆస్తి వనరు

నిర్దిష్ట సమూహానికి సువ్యవస్థిత సమష్టి హక్కులను గుర్తించినట్టి ఒక ఆస్తిని, వనరు వినియోగాన్ని తక్కువ చేయునదిగాను, అవిభాజ్యత వంటి ప్రజాశ్రేయస్సు లక్షణాలను కలిగి వున్నదానిని ఉమ్మడి ఆస్తిగా నిర్వచించవచ్చు.[23]

## సంప్రదింపు

బ్లాక్స్ లా డిక్షనరీ ప్రకారం సంప్రదింపు అంటే ఎవరో ఒకరిని సలహా లేదా అభిప్రాయాన్ని కోరే చర్య. మరొక వనరు సంప్రదింపు అంటే ప్రజలు అభిప్రాయాలను, సమాచారాన్ని మార్పిడి చేసుకొనే ప్రక్రియకు సంబంధించినదని సూచిస్తున్నది. ఇది కేవలం ఒక వైపు ప్రక్రియగా కాకుండా, పరిజ్ఞానం, అభిప్రాయాలను పంచుకొనే ప్రక్రియగా ఉంటుంది. సంప్రదింపు అంటే కలసికట్టుగా పనిచేయడం, మరొకపక్షం ఏమి చెబుతున్నదీ అనేదానిని ఆలకించడం, దానిపై చర్య తీసుకోవటం. మరొకదాని ప్రకారం దేశీయ సామాజిక వర్గాలలో సంప్రదింపు, సమ్మతి రెండూ పరస్పర సంబంధాన్ని కలిగి వుంటాయి. తృతీయపక్ష వినియోగదారు సంప్రదింపు ద్వారా సమ్మతిని పొందటానికి ఏయే అంశాలు అవసరమవుతాయి? దానిని ఇచ్చే సరైన వ్యక్తులు ఎవరు? అనే విషయాలలో అవగాహనకు రావచ్చు. సమ్మతిని ఇస్తున్న వ్యక్తులు వారు ఇస్తున్న సమ్మతికి సంబంధించి మరింత స్పష్టంగా అవగాహన చేసుకోవచ్చు.

స్వతంత్రదేశాలలో దేశీయ, గిరిజన ప్రజలకు సంబంధించిన 169వ అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) సదస్సు సంప్రదింపులను "ప్రతిపాదిత చర్యలకు ఒప్పందాన్ని లేదా సమ్మతిని పొందే లక్ష్యంగా సదుద్దేశంతో లేదా పరిస్థితులకు తగ్గట్టు సముచిత రీతిలో" చేపట్టాలని తెలియజేసింది (6(2)వ నిబంధన).[24]

23. పాటి, ఎ (2006) డెవలప్‌మెంట్ పోడిజిమ్స్, ఫెమినిస్టు పర్సపెక్టివ్స్ & కామన్స్, ఏథియోరిటికల్ ఇంటర్‌సెక్షన్, అంతర్జాతీయ ఉమ్మడి ఆస్తి అధ్యయన సంఘం 11వ ద్వైవార్షిక సదస్సులో సమర్పించిన పత్రం (ఐఎఎస్‌సిపి), బాలి, ఇండోనేషియా, పుట–17

24. మేధోసంపత్తి, జన్యు వనరులు, సాంప్రదాయ పరిజ్ఞానం, సాంప్రదాయ సాంస్కృతిక వ్యక్తీకరణలకు సంబంధించిన ముఖ్యపదాల పదకోశం, మేధోసంపత్తి, జన్యు వనరులు, సాంప్రదాయక పరిజ్ఞానం, జానపద విజ్ఞానం, పై అంతర్ ప్రభుత్వ సంఘం, డబ్ల్యుఐపిఓ/జిఆర్‌టికెఎఫ్/ఐసి/25/ఐఎన్ఎఫ్/7, అనుబంధం, పుట–7

## అంతర్జాతీయ జీవవైవిధ్య ఒప్పందం (సిబిడి)

అనధికారికంగా అంతర్జాతీయ జీవవైవిధ్య ఒప్పందంగా పిలిచే జీవవైవిధ్యంపై సదస్సు (సిబిడి) ఎ) జీవవైవిధ్య సంరక్షణ, బి) వాటి అంశాల సుస్థిర వినియోగం, సి) జన్యువనరుల వినియోగం ద్వారా ఒనగూర్చిన ప్రయోజనాలను నిష్పాక్షిక, న్యాయోచిత పంపకం అనే మూడు ఉద్దేశాలతో 1993 డిసెంబరు 29వ తేదీన అంతర్జాతీయంగా చట్టబద్ధంగా కుదుర్చుకొన్న ఒక ఒప్పందం ఉంది.[25]

## కాపీరైట్

కాపీరైట్ అంటే సృష్టికర్తల నవలలు, పద్యాలు, నాటకాలు, చిత్రాలు, సంగీత కార్యక్రమాలు, డ్రాయింగ్‌లు, పెయింటింగ్‌లు, ఫోటోగ్రాఫ్‌లు, శిల్పకళలు, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్, డేటాబేస్‌లు, వాస్తు శాస్త్ర సంబంధ డిజైనులు వంటి వారి సాహిత్య కళాత్మక పనులపై కలిగి వున్న హక్కును వివరించడానికి ఉపయోగించిన ఒక చట్టపరమయిన పదజాలం.[26]

## ఉత్పత్తి దేశం

జన్యువనరులు మరియు / లేదా జీవావరణ పదార్థం ఆవిర్భవించిన దేశం అని అర్థం.[27]

## సాంస్కృతిక వైవిధ్యం

భిన్నభిన్న మార్గాలలో సమూహాలు, సమాజాలు గుర్తించిన వ్యక్తీకరణ సంస్కృతులు

25. http://en.wikipedia.org/wiki/convention_on_biological_diversity accessed on 18/06/2013.

26. http://www.wipo.int/copyright/en/acessed on 21.7.2013.

27. బాలకృష్ణ. పి (2007) యుఎన్‌యు – ఐఎఎస్ ప్యాకెట్ గైడ్, జన్యు వనరుల వినియోగం, ప్రయోజన పంపకం, జీవ అన్వేషణ, ఐక్యరాజ్య సమితి విశ్వవిద్యాలయం – ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్సుడ్ స్టడీస్, జపాన్, పుట 12.

అని అర్థం. ఈ వ్యక్తీకరణలు సమూహాలు, సమాజాల పరిధిలోపు, వాటి మధ్య వ్యాప్తి చెందుతాయి.[28]

## సాంస్కృతిక వ్యక్తీకరణలు

వ్యక్తులు, సమూహాలు, సమాజాల సృజనాత్మకత ద్వారా ఉత్పన్నమయిన సంస్కృతి విషయాలను కలిగివున్న వాటిని వ్యక్తీకరణలుగా నిర్వచించడమయింది.[29]

## సాంస్కృతిక ప్రభావ మదింపు

ఒక నిర్దిష్ట ప్రజల సమూహం లేదా సమాజం జీవన విధానంలో ఈ ప్రజల సమూహం లేదా సమాజం యొక్క పూర్తి ప్రమేయంతో మరియు సాధ్యమైనంత మేరకు ఈ ప్రజల సమూహం లేదా సమాజం చేపట్టిన ప్రతిపాదిత అభివృద్ధి వల్ల సంభావ్యమగు ప్రభావాలను మూల్యాంకనం చేసే ఒక ప్రక్రియ.[30]

## సంరక్షకుడు

సాంప్రదాయ చట్టాలు, ఇతర పద్ధతుల కనుగుణంగా సాంప్రదాయ పరిజ్ఞానాన్ని నిర్వహించే, వినియోగించే, అభివద్ధి పరిచే ఆయా సమాజాలు, ప్రజలు, వ్యక్తులు, సంస్థలను సూచిస్తుంది.[31]

---

28. మేధోసంపత్తి, జన్యువనరులు, సాంప్రదాయ పరిజ్ఞానం, సాంప్రదాయ సాంస్కృతిక వ్యక్తీకరణలకు సంబంధించి ముఖ్యపదాల పదకోశం, మేధోసంపత్తి, జన్యువనరులు, సాంప్రదాయక పరిజ్ఞానం, జానపద విజ్ఞానంపై అంతర్ ప్రభుత్వ సంఘం, డబ్ల్యుఐపిఓ/జిఆర్‌టికెఎఫ్/ఐసి/25/ఐఎన్ఎఫ్/7 అనుబంధం 1, పుట–6

28. మేధోసంపత్తి, జన్యువనరులు, సాంప్రదాయ పరిజ్ఞానం, సాంప్రదాయ సాంస్కృతిక వ్యక్తీకరణల ముఖ్యపదాల పదకోశం, మేధోసంపత్తి, జన్యువనరులు, సాంప్రదాయక పరిజ్ఞానం, జానపద విజ్ఞానంపై అంతర్ ప్రభుత్వ సంఘం, డబ్ల్యుఐపిఓ/జిఆర్‌టికెఎఫ్ /ఐసి/25/ఐఎన్ఎఫ్/7 అనుబంధం, పుట–6

30. అక్వే: కోన్‌గైడ్‌లైన్సు (2004) అంతర్జాతీయ జీవవైవిధ్య ఒప్పందం సచివాలయం (సిఒడి) పుట–6.

31. http://www.wipo.int/edocs/mdocs/tk/en/wipo_grkif_iwg_2iwipo_ grtkf_iwg_2_inf_2.pdf

## సాంప్రదాయ చట్టం

జీవనంలోని అన్ని అంశాలను అంతర్గతంగా నియంత్రించడానికి లేదా మార్గదర్శనం చేయడానికి సామాజిక సంస్థలచే మౌఖికంగా కలిగి వుండి, వ్యాప్తిపర్చి వర్తిప చేసుకొని స్థానికంగా గుర్తించిన సూత్రాలు మరియు మరిత నిర్దిష్ట ప్రమాణాలు లేదా నియమావళి అని అర్థం.[32]

## వ్యుత్పన్నములు

వారసత్వ ఫంక్షనల్ యూనిట్లు లేనప్పటికీ జీవావరణ లేదా జన్యుసంబంధ వనరుల జన్యు సంబంధ వ్యక్తీకరణ లేదా జీవక్రియ ఫలితంగా సహజసిద్ధంగా తటస్థించిన రసాయనిక సమ్మేళనం.[33]

## ప్రత్యక్ష వినియోగ విలువలు

జీవావరణ లేదా వనరు వ్యవస్థ నుండి ప్రత్యక్ష వినియోగం లేదా పరస్పర క్రియ ద్వారా పొందిన ఆర్థిక పరమయిన విలువలు.[34]

## వెల్లడించిన సాంప్రదాయ పరిజ్ఞానం

సాంప్రదాయ పరిజ్ఞానం హక్కుదారుగా పరిగణించబడిన దేశీయ లేదా స్థానిక సమాజం వెలుపల గల వ్యక్తులు వినియోగించుకోగలిగే సాంప్రదాయ పరిజ్ఞానాన్ని ఇది సూచిస్తుంది. అట్టి సాంప్రదాయ పరిజ్ఞానం ప్రజలకు విస్తృతంగా అందుబాటులో వుండివుంటుంది. భౌతిక ప్రమాణపత్ర రచన, ఇంటర్నెట్, ఇతర టెలికమ్యూనికేషన్ రకాలు లేదా రికార్డింగుల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటుంది. సాంప్రదాయ పరిజ్ఞానం ఆవిర్భవించిన చోట దేశీయ మరియు స్థానిక సమాజాల అంగీకారంతో లేదా అంగీకారం లేకుండా దేశీయ మరియు స్థానిక సమాజాలకు చెందని సభ్యులు లేదా తృతీయ పక్షాలకు సాంప్రదాయ పరిజ్ఞానం వెల్లడి చేయబడి వుంటుంది.[35]

---

32. http://www.wipo.int/export/sites/www/tk/en/igc/ngo/iied_commrights.pdf
33. జన్యువనరులు, వాటి వినియోగం నుండి ఒనగూడిన ప్రయోజనాలను సిబిడికి న్యాయోచిత పంపకం అంశాలపై నగోయ శిష్టాచార నియమావళిలోని 2వ నిబంధన, సిబిడి సచివాలయం, మాంట్రెయల్.
34. http://biodiversity_chm_eea.europa.eu
35. సాంప్రదాయ పరిజ్ఞానాన్ని గుర్తించినట్టి పలు రూపాల జాబితా, సంక్షిప్త సంకేతిక వివరణ, డబ్ల్యుఐపిఓ/జిఆర్‌టికెఎఫ్/ఐసి/17/ఐఎన్ఎఫ్/9

## వెల్లడి

గతంలో తెలియని ఏదో ఒక విషయానికి సంబంధించి వాస్తవాలను వెల్లడి చేయడం లేదా తెలిసేలా చేయడానికి చేపట్టే చర్య లేదా ప్రక్రియ.[36]

## ప్రమాణపత్ర రచన

ఆక్స్‌ఫర్డు ఇంగ్లీషు డిక్షనరీ "ప్రమాణపత్ర రచన"ను "మెటీరియల్‌ను సేకరించిన విధంగా సమాచార సంకలనం, శ్రేణీకరణ, వ్యాప్తి పర్చడం"గా నిర్వచించింది. సాంప్రదాయ పరిజ్ఞానం, సాంప్రదాయ సాంస్కృతిక వ్యక్తీకరణల ప్రమాణపత్ర రచనలో వాటిని నమోదు చేయడం ఏ రీతిలో ఏదైనా చేరి వుండవచ్చు. ఇది సమాజం పరిధిలోపు సాంప్రదాయ పరిజ్ఞానం, సాంప్రదాయ సాంస్కృతిక వ్యక్తీకరణలను వ్యాప్తిపర్చడానికై భద్రపర్చే సాంప్రదాయ రీతులకు భిన్నంగా ఉంటుంది.[37]

## పర్యావరణ వ్యవస్థ

జీవరాశుల సమాజం, భౌతిక పర్యావరణం, రెండింటి పరస్పర అన్యోన్య క్రియలో, వాటిమధ్య మెటీరియల్స్ ఇచ్చిపుచ్చుకొనే జీవావరణం లేదా ప్రకృతి యొక్క నిర్మాణాత్మక, కార్యనిర్వాహక యూనిట్.[38]

## పర్యావరణ వ్యవస్థ వైవిధ్యం

విభిన్న భౌతిక పర్యావరణాలలో తటస్థించిన జాతుల వైవిధ్యం, జీవావరణ ప్రాసెస్‌లు.[39]

---

36. మేధోసంపత్తి, జన్యు వనరులు, సాంప్రదాయ పరిజ్ఞానం, మరియు సాంప్రదాయ సాంస్కృతిక వ్యక్తీకరణలకు సంబంధించిన ముఖ్యపదాల పదకోశం, మేధోసంపత్తి, జన్యు వనరులు, సాంప్రదాయ పరిజ్ఞానం, జానపద విజ్ఞానంపై అంతర్ ప్రభుత్వ సంఘం, డబ్ల్యుఐపిఓ/జిఆర్‌టికెఎఫ్/ఐసి/25/ఐఎన్‌ఎఫ్/7, అనుబంధం, పుట-11.
37. ఐబిఐడి
38. http://www.tutorvita.com/content/biology/biology-iv/ecosystem/ecosystem/ecosystem_accessed on 11-6-2013.
39. http://en.wikipedia.org/wiki/Ecosystem_diversityaccessed on 11-6-2013.

## అంతర్జన్య అభివృద్ధి

ప్రధానంగా, ప్రత్యేకంగా కాకుండా, సాంప్రదాయక అలాగే బాహ్య పరిజ్ఞానం, పద్ధతులను ఏకీకృతం చేసే స్పష్టతతో స్థానికంగా లభ్యంగా ఉన్న వనరులు, స్థానిక పరిజ్ఞానం, సంస్కృతి, నాయకత్వం అంశాల ఆధారిత అభివృద్ధి. ఇది స్థానికంగా విద్యను అందించడానికి, ప్రయోగాలు చేయడానికి, స్థానిక వనరుల కోసం, స్థానిక ప్రాంతంలో ప్రయోజనాలను నిలిపి వుంచడానికి యంత్రాంగాన్ని కలిగి ఉంటుంది.[40]

## పర్యావరణ ప్రభావ మదింపు

ఒక ప్రతిపాదిత అభివృద్ధి కోసం సానుకూల, ప్రతికూల అంశాలు రెండింటిని, అంతర్ సంబంధ సామాజిక – ఆర్థిక, సాంస్కృతిక, మానవ ఆరోగ్య ప్రభావాలను పరిగణనలోకి తీసుకుంటూ సంభావ్యమగు పర్యావరణ ప్రభావాలను మదింపుచేసి, సముచిత ఉపశమన చర్యలను ప్రతిపాదించడానికి చేసే ఒక ప్రక్రియ.[41]

## అభినయం ద్వార వ్యక్తీకరణ

దీనిని "మానవ శరీర వ్యక్తీకరణలు"గా సూచించడమయింది. వాటిలో జానపద నృత్యాలు, నాటకాలు, ఆచార సంబంధిత కళాత్మక కార్యక్రమాలను చేర్చవచ్చు. మెటీరియల్ రూపంలోకి మార్చి ఉండవలసిన అవసరం లేదు. ఉదాహరణకు నాట్యపద్ధతి సూచన సంకేతంలో వ్రాసి ఉండటం.[42]

## జానపద విజ్ఞానం వ్యక్తీకరణలు

1982, డబ్ల్యుఐపిఓ – యునెస్కో నమూనా నిబంధనలో "జానపద విజ్ఞానం వ్యక్తీకరణలు" అనేవి ఒక ప్రదేశంలోని సమాజం లేదా వ్యక్తులచే అట్టి ఒక సమాజం యొక్క సాంప్రదాయక వ్యక్తీకరణలు నిర్దిష్టంగా: మౌఖిక వ్యక్తీకరణలు

40. లెర్నింగ్ ఎండోజీనియస్ డెవలప్‌మెంట్ – జీవ సాంస్కృతిక వైవిధ్య – పెంపు (2007) ఫర్ వార్డు బై రెగోబెర్టా మెంచు ................. 9781853396649

41. జుదిగీ: కోన్ గైడ్‌లైన్స్ (2004), అంతర్జాతీయ జీవవైవిధ్య ఒప్పందం సచివాలయం (సిబిడి) పుట–7

42. http://www.wipo.int(export/sites/www/tk/en/ige/ngo/iied_commrights.pdf)

(జానపదగాథలు, జానపద కవిత్వం, పొడుపుకథలు) సంగీత వ్యక్తీకరణలు (జానపద గేయాలు, వాయిద్య సంగీతం) అభినయం ద్వారా వ్యక్తీకరణలు (జానపద నృత్యాలు, నాటకాలు, కళాత్మక రూపాలు లేదా శాస్త్రాలు) దృశ్య వ్యక్తీకరణలను ప్రతిబింబిస్తూ అభివృద్ధిపరచి, కొనసాగిస్తున్న సాంప్రదాయక కళాత్మక సంపద స్వాభావిక అంశాలతో ఇమిడి వున్న ఉత్పాదనలుగా ఉన్నాయి. అంతర్ ప్రభుత్వ సంఘం సందర్భంలో (ఐజిసి), "సాంప్రదాయ సాంస్కృతిక వ్యక్తీకరణలు" మరియు "జానపద విజ్ఞాన వ్యక్తీకరణలు" అనే పదజాలాలను సమానార్థకంలో ఉంచుతూ కూడా ప్రత్యామ్నాయంగా ఉపయోగించారు.[43]

## నిర్ణీత సాంప్రదాయ పరిజ్ఞానం

సరిపోయినంత స్థిరమయిన మెటీరియల్ లేదా దృశ్యరూపంలో నమోదు చేసిన సాంప్రదాయక పరిజ్ఞానం అని అర్థం.[44]

## జానపద రకం

అభివృద్ధి చేసి, పెంచి, రైతులు అవగాహనతో మార్పిడి చేసుకొన్న 'సాగు చేసిన మొక్కరకం' అని అర్థం.[45]

## జానపద విజ్ఞానం

సాంప్రదాయక సంస్కృతి, జానపద విజ్ఞానం రక్షణలపై ఐక్యరాజ్య సమితి విద్య, శాస్త్ర, సాంస్కృతిక సంస్థ (యునెస్కో సిఫార్సు (1989)లో నిర్వచించిన విధంగా "జానపద విజ్ఞానం (లేదా సాంప్రదాయ మరియు ప్రసిద్ధ సంస్కృతి) అంటే ఒక సాంస్కృతిక సమాజం యొక్క సంపూర్ణ సాంప్రదాయ - ఆధారిత సృజనలు ఒక

43. మేధోసంపత్తి, జన్యు సంబంధ వనరులు, సాంప్రదాయ పరిజ్ఞానం, సాంప్రదాయ సాంస్కృతిక వ్యక్తీకరణలకు సంబంధించిన ముఖ్యపదాల పదకోశం, మేధోసంపత్తి, జన్యు వనరులు, సాంప్రదాయిక పరిజ్ఞానం, జానపద విజ్ఞానంపై అంతర్ ప్రభుత్వ సంఘం, డబ్ల్యుఐపిఓ/జిఆర్‌టికెఎఫ్/ఐసి/25/ఐఎన్ఎఫ్/7, అనుబంధం, పుట-13

44. సాంప్రదాయ పరిజ్ఞానాన్ని గుర్తించినట్టి పలు రూపాల జాబితా, సంక్షిప్త సంకేతిక వివరణ, డబ్ల్యుఐపిఓ/జిఆర్‌టికెఎఫ్/ఐసి/17/ఐఎన్ఎఫ్/9, పుట-4.

45. 2002, జీవవైవిధ్య చట్టంలోని 41(1)వ విభాగం (భారతప్రభుత్వం)

సమూహం లేదా వ్యక్తులచే వ్యక్తపర్చినవి మరియు ఇంతవరకు అది ప్రతిబింబించిన సంస్కృతి, సామాజిక గుర్తింపు అనుకరణ లేదా ఇతర రూపాలలో మౌఖికంగా వ్యాపింపచేసిన దాని ప్రమాణాలు, నిబంధనలు ఒక సమాజం ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ గుర్తించినవి అని అర్థం. దాని రూపాలు ఇతరాలతోబాటు భాష, సాహిత్యం, సంగీతం, నృత్యం, ఆటలు, పురాణాలు, శాస్త్రాలు, ఆచారాలు, హస్తకళలు, ఆర్కిటెక్చర్, ఇతర కళలు వుంటాయి.[46]

## జన్యు సంబంధ పదార్థం

వంశపారంపర్య ఫంక్షనల్ యూనిట్లను కలిగివున్న మొక్క, జంతువు, సూక్ష్మజీవులు లేదా ఇతర మూలం.[47]

## జన్యు సంబంధ వనరులు

అంటే వాస్తవ జీవవైవిధ్యంలో ఇమిడి వున్న జన్యుపదార్థం మరియు / లేదా సంభావ్య విలువ.[48]

## గ్రామసభ (భారతదేశం సందర్భంలో)

అంటే ఒక గ్రామంలోని వయోజన సభ్యులందరితో కూడిన ఒక గ్రామ సభ అని అర్థం. పంచాయతీలు లేని రాష్ట్రాల విషయంలో మహిళలు పూర్తిగా, అపరిమిత భాగస్వామ్యంలో ఇతర సాంప్రదాయ సంస్థలు, ఎన్నికయిన గ్రామ సంఘాలు అని అర్థం.[49]

46. మేధోసంపత్తి, జన్యు వనరులు, సాంప్రదాయ పరిజ్ఞానం, సాంప్రదాయ సాంస్కృతిక వ్యక్తీకరణలకు సంబంధించిన ముఖ్యపదాల పదకోశం, మేధోసంపత్తి, జన్యు వనరులు, సాంప్రదాయక పరిజ్ఞానం, జానపద విజ్ఞానంపై అంతర్ ప్రభుత్వ సంఘం, డబ్ల్యుఐపిఓ/జిఆర్‌టికెఎఫ్/ఐసి/25/ఐఎన్ఎఫ్/7, అనుబంధం, పుట–15
47. బాలకృష్ణ. పి (2007) యుఎన్‌యు – ఐఎఎస్ ప్యాకెట్ గైడ్, జన్యు సంబంధ వనరుల వినియోగం, ప్రయోజన పంపకం, జీవ అన్వేషణ, ఐక్యరాజ్య సమితి విశ్వవిద్యాలయం – ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్సుడ్ స్టడీస్, జపాన్, పుట 13
48. జాతీయ జీవవైవిధ్య ఒప్పందంలోని 2వ నిబంధన (సిబిడి) (www.cbd.int
49. 2006 అటవీ హక్కుల చట్టంలోని 2(జి)వ విభాగం (భారతప్రభుత్వం) (www.fraorg.in/laws/fra06.pdf)

## దేశీయ ప్రజల వారసత్వ సంపద

దేశీయ ప్రజల వారసత్వ సంపదలో ఒక నిర్దిష్ట ప్రజలకు లేదా వారి భూభాగానికి చెందినవిగా పరిగణించబడి, వాటి వినియోగం ఒక తరం నుండి మరోతరానికి వ్యాప్తి చెందుతున్న లేదా సహజ సిద్ధమయిన అన్ని వస్తువులు, స్థలాలు, పరిజ్ఞానం ఇమిడి వుంటాయి. దేశీయ ప్రజల వారసత్వ సంపదలో భవిష్యత్తులో ఆ వారసత్వ సంపదతో సృష్టించే వస్తువులు, పరిజ్ఞానం, సాహిత్యం లేదా కళాత్మక పనులు కూడా చేరి వుంటాయి.[50]

## దేశీయ

"దేశీయ"ను "సహజసిద్ధంగా (దేశంలో, ప్రాంతంలో) జాతిపరంగా, స్వతఃసిద్ధంగా, నైసర్గికంగా ఆవిర్భవించింది లేదా తటస్థించింది"గా పదకోశం నిర్వచించింది.[51]

## దేశీయ పరిజ్ఞానం (ఐకె)

దేశీయ ప్రజల సాంప్రదాయ పరిజ్ఞానాన్ని దేశీయ పరిజ్ఞానంగా పేర్కొనవచ్చు. అందువల్ల, దేశీయ పరిజ్ఞానం సాంప్రదాయక పరిజ్ఞానంలో భాగంగా ఉంటుంది. అయితే సాంప్రదాయ పరిజ్ఞానం దేశీయంగా ఉండనవసరం లేదు.[52]

## దేశీయ ప్రజలు

తమ పూర్వీకులు ఒక ప్రదేశం లేదా దేశంలో నివసిస్తున్నప్పుడు, అట్టి ప్రాంతానికి మరొక సంస్కృతి లేదా జాతినేపథ్యం గలవారు వచ్చి, జయించి, నివాసం లేదా ఇతర

50. http://owikn.uaf.edu/iks/protect.html access on 11-06-2013
51. http://www.thefreedictioners.com/indigenous access 21-7-2013
52. సాంప్రదాయ హక్కుదారుల మేధోసంపత్తి, హక్కుల అవసరాలు, ఆకాంక్షలు, మేధోసంపత్తి, సాంప్రదాయ పరిజ్ఞానం ఫ్యాక్ట్ ఫైండింగ్ మిషన్స్ ఆన్ డబ్ల్యుఐపిఓ రిపోర్టు (1998-99), డబ్ల్యుఐపిఓ, జెనివా, స్విట్జర్లాండ్, ఏప్రిల్ 2001, పుట-23
53. http://www.wipo.int/edoes/mdoes/tk/en/wipo_grtkf_iwg_w/wipo_grtkf_iwg_2_inf_2.pdf

రూపాలలో వారిపై అధిపత్యం వహించినప్పుడు వారు ఒక భాగంగా ఏర్పడినప్పుడు దేశంలోని వాటికంటే కూడా వారి స్వంత సామాజిక ఆర్థిక, సాంస్కృతిక ఆచారాలు, సాంప్రదాయాల కనుగుణంగా జీవిస్తుంటే వారిని దేశీయ ప్రజలు అంటారు.[53]

## సహజ స్థానీయ సంరక్షణ

పర్యావరణవ్యవస్థలు, సహజ సిద్ధ అవాసాల సంరక్షణ, వాటి సహజ సిద్ధ పరిసరాలలో జీవించగల జాతుల నిర్వహణ, వాటిని స్వాధీనం చేసుకోవడం, అభివృద్ధిపరచిన లేదా సాగుచేసిన జాతుల విషయంలో వాటి ప్రతేక లక్షణాలతో వాటని అభివృద్ధిపరచిన పరిసరాలను సంరక్షించడం అని అర్థం.[54]

## మేధోసంపత్తి (ఐపి)

మేధోసంబంధ సృజనలు, ఆవిష్కరణలు, సాహిత్య, కళాత్మక పనులు, చిహ్నాలు, పేర్లు, ఊహాచిత్రాలు, వాణిజ్యంలో ఉపయోగించే డిజైనులు.[55]

## స్థానిక జీవవైవిధ్య నిధి (ఎల్‌బిఎఫ్)

ఏదేని స్వయం పరిపాలన సంస్థ పనిచేస్తున్న చోట భారతదేశంలో రాష్ట్ర ప్రభుత్వంచే ప్రకటించబడిన ప్రతిప్రాంతంలో ఏర్పాటు చేయబోయే నిధి. ఇందులో బిడి చట్టంలోని 42వ విభాగం క్రింద మంజూరు చేసిన గ్రాంట్లు, రుణాలు, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ మంజూరు చేసిన గ్రాంట్లు లేదా రుణాలు, రాష్ట్ర జీవవైవిధ్య మండళ్ళచే మంజూరు చేయబడిన గ్రాంట్లు లేదా రుణాలు, జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు స్వీకరించే 41వ విభాగంలోని (3)వ ఉపవిభాగంలో నిర్దేశించిన ఫీజులు, రాష్ట్ర ప్రభుత్వంచే నిర్ణయించబడే విధంగా అట్టి ఇతర వనరుల నుండి స్థానిక జీవవైవిధ్య నిధికి అందిన మొత్తాలు జమ చేయబడతాయి. ఈ నిధిని సంబంధిత

54. అతర్జాతీయ జాతీయ జీవవైవిధ్య ఒప్పందంలోని 2వ నిబంధన (సిబిడి), 1993

55. http://www.wipo.int

56. 2002, జీవవైవిధ్య చట్టంలోని 43(1) వ విభాగం (భారతప్రభుత్వం)

57. 2002, జీవవైవిధ్య చట్టంలోని 44(2) వ విభాగం

స్థానిక సంస్థ అధికార పరిధిలోకి వచ్చే ప్రాంతాలలో గల జీవవైవిధ్య సంరక్షణ, అభ్యున్నతి కోసం మరియు సమాజాభివృద్ధి కోసం ఉపయోగించబడుతుంది.[56,57]

## స్థానిక సమాజాలు (వర్గాలు)

ఒక ప్రత్యేక ప్రాంతంలో తమ జీవనోపాధి అంతటికీ లేదా కొంతమేర కోసం దాని యొక్క జీవవైవిధ్యం, పర్యావరణవస్తువులు, సేవలపై ప్రత్యక్షంగా ఆధారపడినవారు, రైతులు, మత్స్యకారుల సమూహం, మతగురువులు, అటవీ వాసులు, ఇతరులతో కలుపుకొని ఈ ఆధారపడటం ఫలితంగా సాంప్రదాయ పరిజ్ఞానాన్ని అభివృద్ధి పరచిన లేదా పొందిన మానవ జనాభా అని అర్థం.[58]

## మెటీరియల్ బదిలీ ఒప్పందం (ఎంటిఏ)

పొందిన పదార్థాన్ని ఏ విధంగా ఉత్పత్తి చేస్తారు? వినియోగిస్తారు. అలాగే ప్రయోజన పంపక సూత్రాల పాటింపు అంశాలపై జన్యు సంబంధ వనరుల ఉత్పత్తి, వినియోగదారు అంగీకరించిన పరిపాలక కార్యవిధానాల ఏర్పాటు.[59]

## దుర్వినియోగం

పన్నురహితంగా, ముందస్తు సమాచారం సమ్మతి లేకుండా వనరులను పొందడాన్ని / వినియోగించడాన్ని లేదా దురుద్దేశ్యం కోసం మార్చడం వంటి వాటికి పాల్పడటాన్ని దుర్వినియోగం అంటారు.[60]

58. డబ్ల్యుఐపిఓ సాంప్రదాయ పరిజ్ఞానం డాక్యుమెంటేషన్ టూల్‌కిట్, కన్సల్టేషను డ్రాఫ్ట్, 1-11-2012.
59. బాలకృష్ణ. పి (2007) యుఎన్‌యు-ఐఎఎస్ ప్యాకెట్‌గైడ్ - జన్యువనరుల వినియోగం, ప్రయోజన పంపకం, జీవ అన్వేషణ, ఐక్యరాజ్య సమితి విశ్వవిద్యాలయం - అడ్వాన్సుడు స్టడీస్ సంస్థ, జపాన్
60. బ్లాక్, హెచ్‌సి 1968, బ్లాక్స్ లా డిక్షనరీ, రివైజుడు ఫోర్త్ ఎడిషన్, పబ్లిషర్స్ ఎడిటోరియల్ స్టాఫ్, సైంట్‌పాల్ మిన్, వెస్ట్ పబ్లిషింగ్ హౌస్ కంపెనీ, యుఎస్ఏ.
61. బాలకృష్ణ. పి (2007) యుఎన్‌యు - ఐఎఎస్ ప్యాకెట్ గైడ్, జన్యు సంబంధ వనరుల వినియోగం, ప్రయోజన పంపకం, జీవ అన్వేషణ, ఐక్యరాజ్య సమితి విశ్వవిద్యాలయం - ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్సుడ్ స్టడీస్, జపాన్, పుట 14.

## పరస్పర అంగీకార నిబంధనలు (ఎంఎటి)

అన్వేషణ ఉద్దేశ్యాల కోసం జన్యువనరుల ప్రొవైడరు, వినియోగదారు మధ్య అంగీకరించిన నియమనిబంధనలు.[61]

## జాతీయ జీవవైవిధ్య నిధి (ఎల్‌బిఎఫ్)

భారతదేశంలో జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయబడిన ఒక నిధి. 62 ఎన్‌బిఏకు కేంద్రప్రభుత్వం మంజూరు చేసిన అన్ని గ్రాంట్లు, రుణాలు వుంటాయి. ఈఎన్‌బిఏలో అంటే అన్ని చార్జీలు, రాయిల్టీలు, కేంద్రప్రభుత్వంచే నిర్ణయించిన విధంగా ఇతర వనరుల నుండి అన్ని మొత్తాలు ఇందులో జమచేయబడతాయి.[63]

## యాజమాన్యత

ఒక వస్తువు స్వాధీనత కోసం కలిగి వుండే చట్టబద్ధ హక్కు.[64]

## పేటెంట్లు

ఏదైనా పనిని చేయడానికి క్రొత్త విధానాన్ని సమకూర్చే ఒక ఆవిష్కరణ ఒక ఉత్పత్తి లేదా ఒక ప్రక్రియ కోసం మంజూరు చేసిన ప్రత్యేక హక్కును పేటెంట్ అంటారు.[65]

## ప్రజా జీవవైవిధ్య రిజిష్టరు (పిబిఆర్)

2002 భారతదేశ జీవవైవిధ్య చట్టం క్రింద అభివృద్ధి పర్చిన ఒక రిజిష్టరు. ఇందులో స్థానిక జీవ వనరుల లభ్యత, పరిజ్ఞానం, వాటి ఓషధీయ లేదా ఏదేని ఇతర వినియోగం లేదా వాటితో సహ సంబంధం గల ఏదేని ఇతర సాంప్రదాయ పరిజ్ఞానంపై సమగ్ర సమాచారం ఉంటుంది.[66] 2013 జూలై నాటికి 12 రాష్ట్రాలలో 1684 పిబిఆర్‌లకు ప్రమాణపత్ర రచనను చేయడమైనది.

62. ఏబిఎస్ పదజాలం, నిర్వచన, వివరణ, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఎన్‌బిఏ) భారతదేశం, 2013
63. 2002, జీవవైవిధ్య చట్టంలోని 27(1)వ విభాగం (భారతప్రభుత్వం)
64. http://www.thefreedictionary.com/ownership accessed on 12-6-2013
65. డబ్ల్యుఐపిఓ సాంప్రదాయ పరిజ్ఞానం డాక్యుమెంటేషన్ టూల్‌కిట్, కన్సల్టేషన్ డ్రాఫ్ట, 1-11-2012.
66. http://www.ces.iisc.ernet.in/biodiversity/sahyadri_enews/newsletter/issue/5/index.htm

## ప్రయర్ ఆర్ట్ (Prior Art)

సాధారణంగా, వ్రాతపూర్వకంగా గానీ లేదా మౌఖిక వెల్లడి ద్వారా సంబంధిత దాఖలుకు లేదా ఒక పేటెంట్ దరఖాస్తు ప్రాధాన్యత తేదీకి ముందు వున్న పరిజ్ఞానాన్నంతటిని ప్రయర్ ఆర్ట్ అంటారు.[67]

## ముందస్తు అవగాహన సమ్మతి (పిఐసి)

నిర్వచిత నిబంధనలకనుగుణంగా జీవవనరుల వినియోగాన్ని మంజూరు చేయాలా అని నిర్ణయించడానికి గల పరిపాలనా విధానం.[68]

## ఆస్తి

ఒక వ్యక్తి లేదా ప్రజల సమూహం ఉమ్మడిగా స్వంతంగా కలిగివున్న భౌతిక లేదా అభౌతిక వస్తువు లేదా కార్పొరేషన్ వంటి ఒక చట్టబద్ధ సంస్థ.[69]

## రక్షిత ప్రాంతం

అంటే నిర్దిష్ట సంరక్షణ ఉద్దేశాలను సాధించడానికి నిర్దేశించిన, క్రమబద్ధీకరించిన, నియంత్రించబడిన భౌగోళికంగా నిర్వచించిన ప్రాంతం.[70]

## సంరక్షణ

తృతీయ పక్షాలచే ఏదో ఒక రూపంలో అనధికార వినియోగానికి వ్యతిరేకంగా సాంప్రదాయ పరిజ్ఞానం, సాంప్రదాయ సంస్కృతి వ్యక్తీకరణలను రక్షించడాన్ని సూచిస్తుంది. క్రియాత్మక, రక్షణాత్మక సంరక్షణవంటి రెండు విధాలను అభివృద్ధిపరచి, వర్తింప చేయబడుతున్నది.[71]

67. డబ్ల్యుఐపిఓ సాంప్రదాయ పరిజ్ఞానం డాక్యుమెంటేషన్ టూల్‌కిట్, కన్సల్టేషన్ డ్రాఫ్ట్, 1-11-2012.
68. ఏబిఎస్ పదజాలం, నిర్వచన, వివరణ, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఎన్‌బిఏ) భారతదేశం, 2013
69. http://en.inkipedia.org/wki/propety.
70. 1993 అతర్జాతీయ జీవవైవిధ్య ఒప్పందం (సిబిడి) 2వ నిబంధన
71. డబ్ల్యుఐపిఓ సాంప్రదాయ పరిజ్ఞానం డాక్యుమెంటేషన్ టూల్‌కిట్, కన్సల్టేషన్ డ్రాఫ్ట్, 1-11-2012.

## శిష్టాచార నియమావళి (ప్రోటోకాల్)

ప్రోటోకాల్స్ అంటే ప్రజలు ప్రత్యేక పరిస్థితులలో ఎలా ప్రవర్తించాలి అని వివరించే చట్టబద్ధ ఒప్పందాలు, ప్రవర్తనా నియమావళి, మార్గదర్శకాలు, లేదా అలవాట్లు అని అర్థం. పరిజ్ఞాన వ్యాప్తి కోసం మరియు బాహ్యావ్యక్తుల వినియోగం అలాగే ధోరణులలో మార్పు, కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి దోహదపడేలా సమాజ ప్రమాణాలను నెలకొల్పడానికి వాటిని ఉపయోగించ వచ్చు. సాధారణంగా, ప్రోటోకాల్స్ సరళంగా ఉండి కాలక్రమంలో మార్పు చేయవచ్చు. చట్టం నెరవేర్చలేని ఇతర అంశాలలో కొన్ని లక్ష్యాలను సాధించేందుకు దోహదపడటానికి ఉపకరణాలుగా కూడా వాటిని ఉపయోగించవచ్చును. ప్రవర్తన కోసం నియత లేదా అనియత మార్గదర్శకాలుగా, సంబంధాలను పెంపొందించి, సాధ్యమయ్యే కొత్తవాటని ఏర్పరచడంలో ప్రోటోకాల్స్ దోహదపడవచ్చు.[72]

## ప్రజాబాహుళ్యం (పబ్లికోడొమైన్)

సాధారణంగా ఒక పనిని ప్రజలు చేయటానికి ఎటువంటి చట్టబద్ధ ఆంక్షలు లేనట్లయితే అది ప్రజా బాహుళ్యంలో వున్నట్లుగా పరిగణించడ మవుతుంది. 'బ్లాక్' లా డిక్షనరీ పబ్లిక్ డొమైన్‌ను (ప్రజాబాహుళ్యం) ఈ విధంగా నిర్వచించింది. "సార్వత్రిక ఆవిష్కరణలు, సృజనాత్మక పనులు, మేధోసంపత్తి హక్కుల వర్తింపు కాకుండా వుండి, ఆ విధంగా ఎటువంటి రుసుం లేకుండా ఎవరికైనా అందుబాటులో వుంటాయి. కాపీరైట్, ట్రేడ్‌మార్క్, పేటెంట్ లేదా ట్రేడ్ సీక్రెట్ హక్కులు కోల్పోవడం లేదా కాలాతీతం అయినపుడు, అవి సంరక్షించిన మేధో సంపత్తిని ప్రజా బాహుళ్యంలో భాగంగా మారినప్పుడు, అతిక్రమణ బాధ్యతకు గురి కాకుండా ఎవరైనా వినియోగించుకోవచ్చు.[73]

72. మేధోసంపత్తి, జన్యు వనరులు, సాంప్రదాయ పరిజ్ఞానం, సాంప్రదాయ సాంస్కృతిక వ్యక్తీకరణలకు సంబంధించిన ముఖ్యపదాల పదకోశం, మేధోసంపత్తి, జన్యు వనరులు, సాంప్రదాయ పరిజ్ఞానం, జానపద విజ్ఞానంపై అంతర్ ప్రభుత్వ సంఘం, డబ్ల్యుఐపిఓ/జిఆర్‌టికెఎఫ్/ఐసి/25/ఐఎన్ఎఫ్/7, అనుబంధం, పుట-133

73. ఐబిఐడి

## బహిరంగంగా లభ్యత

అంతర్జాతీయ వినియోగం, ప్రయోజన పంపకం, పరిపాలన అనే అంశంపై జన్యువనరులతో సహసంబంధంగల సాంప్రదాయక పరిజ్ఞానంపై సాంకేతిక, న్యాయనిపుణుల బృంద సమావేశంలో నిపుణులు "జన్యువనరులతో సహసంబంధం గల సాంప్రదాయ పరిజ్ఞానం ప్రత్యేక నిర్దేశంతో "పబ్లిక్ డొమైన్ (ప్రజాబాహుళ్యం)", "బహిరంగలభ్యత" అనే పదాలను చర్చించారు. ఉచిత లభ్యతను సూచించడానికి ఉపయోగించిన పబ్లిక్ డొమైన్ అనే పదజాలాన్ని సందర్భం బయట వాడుతూ, బహిరంగంగా లభించే జన్యు వనరులతో సహసంబంధం గల సాంప్రదాయ పరిజ్ఞానానికి వర్తింప చేయడం జరిగింది. బహిరంగ లభ్యతకు సాధారణ అర్థం ఉచితంగా లభిస్తుందని కాదు. "వినియోగానికి చెల్లించడం" వంటి పరస్పర అంగీకార నిబంధనలు విధించడానికీ షరతు వుంటుందని బహిరంగ లభ్యతకు సాధారణ అర్థంగా ఉంది. సాంప్రదాయ పరిజ్ఞానం పబ్లిక్ డొమైన్‌లో ఉందని భావించడమవుతుంది. అందువల్ల స్వేచ్ఛగా లభ్యమవుతుంది. దానిని వినియోగించినపుడు, దాని నిర్దిష్ట సంస్కృతి సందర్భాలు తొలగించబడి వ్యాప్తి చెందుతుంది. అయితే జన్యువనరులతో సంబంధం గల సాంప్రదాయ పరిజ్ఞానం బహిరంగంగా లభ్యమవుతున్నదని, అది ఎవరికీ చెందదని ఊహించలేము, బహిరంగ లభ్యత దృఖ్పథం పరిధిలోపు ఇంతకు ముందు ఇచ్చిన ముందస్తు సమాచార సమ్మతి నుండి ఏదైనా స్పష్టంగా వాడకంలో మార్పు ఉన్న సందర్భంతో సహా సాంప్రదాయ పరిజ్ఞానం హక్కుదారు నుండి ముందస్తు సమాచార సమ్మతిని పొందడం అలాగే "ప్రయోజన పంపకం" నిబంధనలను వర్తింపు చేయవలసిన అవసరం ఉంటుంది. హక్కుదారును గుర్తించలేనపుడు లబ్ధిదారులను రాష్ట్రమే నిర్ణయించవలసి ఉంటుంది.[74]

## పరిశోధన

ఏదైనా వినియోగం కోసం ఉత్పత్తులను తయారు చేయడానికి లేదా మార్పు చేయడానికి జీవావరణవ్యవస్థలు సజీవ జీవరాశులు లేదా అందుకు సంబంధించిన

74. మేధోసంపత్తి, జన్యు వనరులు, సాంప్రదాయ పరిజ్ఞానం, సాంప్రదాయ సాంస్కృతిక వ్యక్తీకరణలకు సంబంధించిన ముఖ్యపదాల పదకోశం, మేధోసంపత్తి, జన్యు వనరులు, సాంప్రదాయిక పరిజ్ఞానం, జానపద విజ్ఞానంపై అంతర్ ప్రభుత్వ సంఘం, డబ్ల్యుఐపిఓ/జిఆర్‌టికెఎఫ్/ఐసి/25/ఐఎన్ఎఫ్/7, అనుబంధం, పుట–34

నిష్పాదకాలు ఉపయోగించే ఏదైనా జీవ వనరు లేదా సాంకేతిక విజ్ఞానం వర్తింపును అధ్యయనం చేయడం లేదా క్రమానుగత దర్యాప్తును చేయడం.[75]

## రాయల్టీలు

ఒక నిర్దిష్ట ఉత్పత్తి లేదా ప్రక్రియ కోసం పేటెంట్ హక్కు కలిగి వున్న ఆవిష్కర్తకు చెల్లించే మొత్తాలు, పేటెంట్ గల ఉత్పత్తిని లేదా ప్రక్రియను ఎవరో ఒకరు ఉపయోగించినపుడు రాయల్టీలు అందుతాయి.[76]

## పవిత్ర స్థలం

దేశీయ లేదా స్థానిక సమాజం ఆచారాలకనుగుణంగా, దాని మత పరమయిన / లేదా ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కారణం చేత నిర్దిష్ట ప్రాధాన్యతతో జాతీయ ప్రభుత్వాలు లేదా దేశీయ సమాజాలు కలిగి వున్న ఒక స్థలం, వస్తువు, ప్రాంతం లేదా ప్రాంతం యొక్క సహజసిద్ధ లక్షణం.[77]

## రాష్ట్ర జీవవైవిధ్య మండళ్ళు (ఎస్‌బిబిలు)

రాష్ట్ర జీవవైవిధ్య మండళ్ళు జీవవైవిధ్య సంరక్షణ, జీవ వనరుల సుస్థిర వినియోగం, జీవ వనరుల వినియోగం ద్వారా సమకూడిన ప్రయోజనాల న్యాయోచిత పంపకం మొదలగు అంశాల కోసం రాష్ట్ర ప్రభుత్వాలచే భారతదేశంలో 2002 జీవవైవిధ్య చట్టంలోని 22వ విభాగం ప్రకారం ఏర్పాటు చేయబడిన సంఘటిత సంస్థలుగా ఉంటాయి.[78] 2014 నాటికి భారతదేశంలోని 29 రాష్ట్రాలలో ఎస్‌బిబిలను ఏర్పాటు చేయడానికి ఎన్‌బిఏ మద్ధతునందించింది.

75. 2002, జీవవైవిధ్య చట్టంలోని 2(ఎ)వ విభాగం (భారతప్రభుత్వం)

76. బాలకృష్ణ. పి (2007) యుఎన్‌యు – ఐఎఎస్ ప్యాకెట్ గైడ్, జన్యు సంబంధ వనరుల వినియోగం, ప్రయోజన పంపకం, జీవ అన్వేషణ, ఐక్యరాజ్య సమితి విశ్వవిద్యాలయం – ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్, జపాన్, పుట 15.

77. అక్వే: కోన్‌గైడ్‌లైన్సు (2004) అంతర్జాతీయ జీవవైవిధ్య ఒప్పందం సచివాలయం (సిబిడి) పుట–7.

78. 2002, జీవవైవిధ్య చట్టంలోని 23వ విభాగం (భారతప్రభుత్వం)

## నాయకత్వం

ఏదేని విషయాన్ని నిర్వహించడం, పర్యవేక్షించడం, నియంత్రించడం. ప్రత్యేకించి ఒకరి సంరక్షణకోసం అప్పగించబడిన ఏ విషయాన్నైనా జాగ్రత్తగా బాధ్యతాయుతంగా నిర్వహించడం.[79]

## అద్వితీయ వ్యవస్థ (సుజెనిరిస్)

ఇది లాటిన్ పదం, "దాని స్వంతతరహా లేదా తరగతి", విశిష్టమైన లేదా అసాధారణమైనది అని అర్థం. ఒక నిర్దిష్ట అంశానికి గల అవసరాలను, సమస్యలను పరిష్కరించడానికి నిర్దిష్టంగా రూపొందించిన వ్యవస్థ. సాంప్రదాయ విజ్ఞానం పరిరక్షణకోసం "సుజెనిరిస్ సిస్టం"ను కొన్నిసార్లు కోరతారు. ఇది ప్రస్తుత ఐపి సిస్టమ్‌కు పూర్తిగా భిన్నంగా వుంటుందని అర్థం.[80]

## సాంకేతిక విజ్ఞానం బదిలీ

జీవ సాంకేతిక విజ్ఞాన పరిశోధన కార్యకలాపాలతో సహా సాంకేతిక, శాస్త్రీయ పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలలో సభ్యులకు తోడ్పాటు, సహకారాన్ని అందించడం.[82]

## తృతీయపక్ష బదిలీ

పిఐసి, ఎంఏటి మరియు / లేదా ప్రయోజన పంపక ఒప్పందాలలో గుర్తించిన వినియోగదారు కాకుండా ఒక పక్షానికి వినియోగం ద్వారా ఉత్పన్నమయిన పదార్థాన్ని,

79. http://www.merriam.webster.com/dictionary/stewardship, accessed on 13-6-2013
80. మేధోసంపత్తి, అవసరాలు, సాంప్రదాయ పరిజ్ఞానం హక్కుదారుల అకాంక్షలు, మేధో సంపత్తి, సాంప్రదాయ పరిజ్ఞానంపై ఫ్యాక్ట్ ఫైండింగ్ మిషన్స్‌పై డబ్ల్యుఐపిఓ రిపోర్టు (1998-99), డబ్ల్యుఐపిఓ, జెనివా, స్విట్జర్లాండ్, ఏప్రిల్ 2001
81. 2002, జీవవైవిధ్య చట్టంలో 2(ఓ)వ విభాగం (భారతప్రభుత్వం)
82. జన్యువనరులు వినియోగం, సిబిడికి వాటి వినియోగం ద్వారా సమకూడిన ప్రయోజనాలను నిష్పాక్షిక, న్యాయోచిత పంపకం, సిబిడి సచివాలయం, మాంట్రియల్.

పరిజ్ఞానాన్ని మరియు ఉత్పత్తులను బదిలీ చేయడం.[83]

### టికె 'తరహా'

ఇది సాధారణంగా ఒక తరం నుండి మరొక తరానికి వ్యాప్తి చెందే పరిజ్ఞాన వ్యవస్థలు, సృజనలు, ఆవిష్కరణలను, సాధారణంగా ఒక నిర్దిష్ట ప్రజలకు లేదా దాని భూభాగానికి చెందినవిగా పరిగణించబడిన వాటిని మారుతున్న పర్యావరణానికి స్పందనగా క్రమ వికాసం చెందుతున్న వాటిని సూచిస్తుంది.[84]

### వర్తకం

వర్తకం అంటే కొనుగోలుదారుని నుండి మార్పిడిగా ఏదో ఒకదానిని పొందడం ద్వారా ఒక వ్యక్తి లేదా వ్యవస్థ నుండి మరొకరికి సరుకులు, సేవల యాజమాన్యత హక్కును బదిలీ చేయడం.[85]

### వర్తక బృందాలు

వర్తకానికి సంబంధించి వారి విధాన నిర్ణయాలను పరిమితం చేయడానికి లేదా మార్పు చేయడానికి రెండు లేదా అంతకంటే ఎక్కువ దేశాలు లేదా వ్యక్తులు లేదా సంస్థల మధ్య సంప్రదింపుల ద్వారా కుదుర్చుకున్న ఒప్పందాలు అని అర్థం.

### సాంప్రదాయ వైద్యులు

అస్వస్థులయిన లేదా గాయపడిన ప్రజలకు స్వస్థత చేకూర్చడానికి సాంప్రదాయ

83. బాలకృష్ణ. పి (2007) యుఎన్‌యు – ఐఎఎస్ ప్యాకెట్ గైడ్, జన్యు సంబంధ వనరుల వినియోగం, ప్రయోజన పంపకం, జీవ అన్వేషణ, ఐక్యరాజ్య సమితి విశ్వవిద్యాలయం – ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్సుడ్ స్టడీస్, జపాన్, పుట–16.

84. సాంప్రదాయ పరిజ్ఞానాన్ని గుర్తించదగు వివిద పలు రూపాల జాబితా, సంక్షిప్త సంకేతిక వివరణ, డబ్ల్యుఐపిఓ/జిఆర్‌టికెఎఫ్/ఐసి/7/ఐఎన్‌ఎఫ్/9, పుట–12.

85. ఎబిఎస్ పదజాలం నిర్వచన, వివరణ, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఎన్‌బిఏ), భారతదేశం (2013) పుట–9

86. ఐబిడి

పరిజ్ఞానాన్ని వినియోగించే వ్యక్తులు అని అర్థం.[87]

## సాంప్రదాయ పరిజ్ఞానం (టికె)

సాంప్రదాయ పరిజ్ఞానానికి అంతర్జాతీయ స్థాయిలో అంగీకరించిన నిర్వచనం ఏదీ లేదు. దానిని సంక్షిప్తంగా.[88]

"సాంప్రదాయ ఆధారిత సాహిత్యం, కళాత్మక లేదా శాస్త్రీయ కార్యక్రమాలు, ప్రదర్శనలు, ఆవిష్కరణలు, శాస్త్రీయ ఆవిష్కరణలు, డిజైనులు, మార్కులు, పేర్లు, చిహ్నాలు, వెల్లడించని సమాచారం మరియు ఇతర సాంప్రదాయ ఆధారిత ఆవిష్కరణలు మరియు పారిశ్రామిక, శాస్త్రీయ, సాహిత్యం, కళాత్మక రంగాలలో మేధోసంపత్తి కార్యక్రమాల వలన ఉత్పన్నమయిన సృజనలు"[89] అని నిర్వచించవచ్చు.

## సాంప్రదాయ పరిజ్ఞానం డిజిటల్ లైబ్రరీ (టికెడిఎల్)

టికెడిఎల్ అనేది ఒక డేటాబేస్. ఇది ఆయుర్వేద, సిద్ధ, యునాని, యోగాతో కలుపుకొని ప్రయర్ ఆర్ట్‌గా భారతీయ ఓషధీ వ్యవస్థలో క్రోడీకరించిన సాంప్రదాయ పరిజ్ఞానంపై సమాచారాన్ని సమకూరుస్తుంది. సిఎస్ఐఆర్, కేంద్ర, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన మంత్రిత్వశాఖ, ఆయుష్‌శాఖ, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మధ్య 2001 సంవత్సరంలో ప్రారంభించిన సహయోగప్రాజెక్టు.[90] ఇది భారతదేశానికి చెందిన సాంప్రదాయ పరిజ్ఞాన దుర్వినియోగాన్ని నివారిస్తుంది. 2013 నాటికి 2.83 లక్షల ఫార్ములేషన్లు గల 150 పుస్తకాలను విప్యంతరీకరణ చేయడమయింది. ఇందులో దాదాపు 75 ఆయుర్వేద, 10 యూనాని పుస్తకాలు, 50 సిద్ధ పుస్తకాలు, 15 యోగా

87. http://www.macmillandictionary.com/us/dictionary/american/traditional-healen accessed on 14-6-2013.
88. సాంప్రదాయ పరిజ్ఞానం హక్కుదారుల మేధోసంపత్తి, అవసరాలు, ఆకాంక్షలు, మేధోసంపత్తి, సాంప్రదాయ పరిజ్ఞానంపై ఫ్యాక్ట్ ఫైండింగ్ మిషన్స్ పై డబ్ల్యుఐపిఓ రిపోర్టు(1998–99), డబ్ల్యుఐపిఓ, జెనివా, స్విట్జర్లాండ్, ఏప్రిల్ 2001
89. సునీత, ఎంఎప్ (2008) ఎప్రైమర్ ఆన్ సెక్టారల్ లింకేజస్ టు ట్రెడిషనల్ నాలెడ్జి, యుఎన్‌యు– ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్సుడు స్టడీస్ (యుఎన్‌యు – ఐఎఎస్) జపాన్.

90 http://www.macmillandictionary.com/us/dictionary/american/traditional-healen accessed on 14-6-2013.

పుస్తకాలను చేర్చడం జరిగింది. 96,781 ఆముర్వేద ఫార్ములేషన్లను, 1,63,174 యూనాని ఫార్ములేషన్లను 22,264 సిద్ధ ఫార్ములేషన్లను కూడా చేర్చడం జరిగింది. టికెడిఎల్ అదనంగా ఒక లక్ష ఫార్ములేషన్లను కూడా చేర్చాలని కార్యక్రమాన్ని రూపొందించింది. దానిని ఈ రంగంలో పరిశోధనను అభివృద్ధి పరచటానికి బహిరంగంగా నిధులను సమకూర్చే పరిశోధన, అభివృద్ధి సంస్థలకు లభ్యచేయటానికి ఉంచడానికి చర్య తీసుకొంటున్నది.[91]

## సాంప్రదాయ పరిజ్ఞానం హక్కుదారు

ఒక సాంప్రదాయ పరిస్థితులు, సందర్భంలో సాంప్రదాయ పరిజ్ఞానాన్ని సృష్టించిన, ఉత్పత్తి చేసిన, అభివృద్ధిపరచిన లేదా ప్రాక్టీసు చేస్తున్న వారందరూ అని అర్థం. దేశీయ సమకాలు, ప్రజలు, రాజ్యాలు సాంప్రదాయక పరిజ్ఞానం హక్కుదారులుగా వుంటారు. అయితే సాంప్రదాయక పరిజ్ఞానం హక్కుదారులందరూ దేశీయులు కాదు.[92]

## సాంప్రదాయ ఔషధం (టిఎం)

సాంప్రదాయ ఔషదం అంటే ఆరోగ్య పోషణలోను, అలాగే భౌతిక మానసిక అస్వస్థతల నివారణ, రోగ నిర్ణయం, మెరుగు పర్చడం లేదా చికిత్సకు ఉపయోగించబడి, విశదీకరించబడినా, లేకపోయినా సిద్ధాంతాల ఆధారిత పరిజ్ఞానం, నైపుణ్యాలు, అభ్యాసాలు, నమ్మకాలు విభిన్న సంస్కృతుల దేశీయ అనుభవాల పూర్తి సంకలనం అని అర్థం.[93]

91. http://tkbulletin.wordpress.com/2013/07/24/this-wik-in-review-tkdl-tosign-agreements-with-more-countries-add-formulation/ accessed on 5/8/2013.
92. సాంప్రదాయ పరిజ్ఞాన హక్కుదారుల మేధోసంపత్తి, అవసరాలు, ఆకాంక్షలు, మేధోసంపత్తి, సాంప్రదాయ పరిజ్ఞానంపై ఫ్యాక్ట్ ఫైండింగ్ మిషన్స్ పై డబ్ల్యుఐపిఓ రిపోర్టు (1998–99), డబ్ల్యుఐపిఓ, జెనివా, స్విట్జర్లాండ్, ఏప్రిల్ 2001
93. http://www.int/medicines/areas/traditional/definitions/en/intex.html accessed on 14-6-2013.

## సాంప్రదాయ వనరులు

జీవావరణ, ఆధ్యాత్మిక, సౌందర్య, సాంస్కృతిక మరియు ఆర్థిక విలువల భౌతిక, అభౌతిక ఆస్తులు.[94]

## సాంప్రదాయ భూభాగాలు

దేశీయ ప్రజలు, స్థానిక సమాజాలుచే సాంప్రదాయబద్ధంగా ఆక్రమించి, వినియోగించుకొన్న లేదా సంరక్షించిన భూములు, అడవులు, జలాలు.[95]

## మౌఖిక

అభివ్యక్తి ద్వారా కాకుండా మాటలలో మాత్రమే వ్యక్తీకరణను గుర్తించడం అని అర్థం.[96]

## లిఖిత

లిఖితపూర్వకంగా సంకలనం చేసిన, నమోదు చేసిన, సంరక్షించబడిన లేదా పేర్కొనబడినది అని అర్థం.[97]

94. http://wipo.int/export/sites/www/tk/en/ige/ngo/iied_commrights.pdf accessed on 14-6-2013.
95. ఐబిఐడి
96. సాంప్రదాయ పరిజ్ఞానం గుర్తించదగు పలురూపాల జాబితా, సంక్షిప్త సంకేతిక వివరణ, డబ్ల్యుఐపిఓ/జిఆర్‌టికెఎఫ్/ఐసి/17/ఐఎన్ఎఫ్/9
97. ఐబిఐడి

# జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ

జీవవైవిధ్య సంరక్షణ, వనరుల సుస్థిర వినియోగం ద్వారా లభించే ప్రయోజనాలను సముచితంగా, సమ పంపకం చేసేందుకు గాను భారత ప్రభుత్వం 2002లో జీవవైవిధ్య చట్టం (BD ACT) రూపొందించబడింది. జీవవైవిధ్య చట్టాన్ని అమలు పరిచేందుకుగాను 2003లో జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఎన్.బి.ఎ) ఏర్పడింది. ఈ సంస్థ చట్టబద్ధమైనది, స్వతంత్ర్యమైనది. సదుపాయాలను కల్పించడం, నియంత్రించడం, సలహాలు ఇవ్వడం ఈ సంస్థ విధులు.

జీవవైవిధ్య చట్టం ఓ వికేంద్రీకృత మూడంచెల వ్యవస్థల ద్వారా పనిచేస్తుంది. జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఎన్.బి.ఎ), - జీవవైవిధ్య సంరక్షణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి సలహాలను ఇస్తుంది. జీవ వనరుల లభ్యత, ప్రయోజనాలను సముచిత, సమ పంపకం జరిగేలా చూస్తుంది. చట్టంలోని సబ్ సెక్షన్ (1) సెక్షన్ (37) ప్రకారం వారసత్వ ప్రాంతాలుగా జీవవైవిధ్య ప్రాధాన్యత ఉన్న ప్రాంతాల ఎంపికలో రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన సూచనలు, సలహాలను ఇస్తుంది.

రాష్ట్ర జీవవైవిధ్య మండల కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఏ మార్గదర్శకాలకు లోబడి, జీవవైవిధ్య సంరక్షణ, వాటి అంశాల సుస్థిర వినియోగం, జీవ వనరుల వినియోగం ద్వారా లభించే ప్రయోజనాలు సముచితంగా పంపకం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలకి సలహాలు ఇస్తాయి. దేశీయుల నుంచి ఏదైనా జీవ వనరుల వాణిజ్య వినియోగం కోసం లేదా జీవ పరిరక్షణ, జైవిక వనరుల వినియోగం కోసం వచ్చే అర్జీలకు ఆమోదం తెలుపుతాయి లేదా ఇతర మంజూరులను చేసి క్రమబద్ధీకరిస్తాయి.

స్థానిక స్థాయిలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ తన ప్రాంతంలో - జీవవైవిధ్య సంరక్షణ కోసం, ధారణీయ వినియోగం కోసం, ఇంకా జీవవైవిధ్యాన్ని - అంటే ఆవాసాలను రక్షించడం, నేల జాతులను కాపాడడం, జానపద రీతులను, వృక్షజాతులను, పెంపుడు జంతువులను, మేలు రకపు జంతుజాతులను, మైక్రో ఆర్గానిజమ్స్ వంటి వాటి విషయాలను గ్రంథస్థం చేయడానికి, జీవవైవిధ్యానికి సంబంధించిన విజ్ఞానాన్ని కాలఅనుక్రమణికలో వ్రాయడానికి బాధ్యత వహిస్తాయి.

చెన్నై కేంద్రంగా పనిచేసే జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఎన్.బి.ఎ), తన సంస్థాగత నిర్మాణం ద్వారా, రాష్ట్ర జీవవైవిధ్య మండలి ద్వారా, జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ద్వారా, నిపుణుల సహాయంతో తన విధిని నిర్వహిస్తుంది.

స్థాపించిన నాటి నుంచి నేటి వరకు ఎన్.బి.ఎ 28 రాష్ట్రాలలో రాష్ట్ర జీవవైవిధ్య మండలిల ఏర్పాటుకు సహకరించింది. ఇంకా దేశవ్యాప్తంగా స్థానిక స్థాయిలలో 33000 జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ఏర్పాటుకు దోహదం చేసింది.

## తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య మండలి

తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య మండలి భారత ప్రభుత్వ జీవవైవిధ్య చట్టం - 2002 లోని ఉద్దేశ్యాల కోసం తెలంగాణ ప్రభుత్వం 2014లో ఏర్పాటు చేసిన చట్టబద్ధమైన స్వయం ప్రతిపత్తిగల కార్పొరేట్ సంస్థ.

ఈ మండలిలో రాష్ట్ర ప్రభుత్వంచే నియమించబడిన ఒక అధ్యక్షుడు, ఒక సభ్య కార్యదర్శి, సంబంధిత ప్రభుత్వ శాఖలకు చెందిన ఐదుగురు పదవిరీత్యా సభ్యులు మరియు జీవవైవిధ్య అంశాలలో నిపుణులైన నలుగురు సభ్యులు ఉంటారు.

జీవవైవిధ్య సంరక్షణ, వాటి అంశాల సుస్థిర వినియోగానికి సంబంధించిన విషయాలపై రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇవ్వడం.

జీవ వనరుల వినియోగం ద్వారా సమకూరే ప్రయోజనాల న్యాయోచిత పంపిణీ.

జీవ వనరుల వాణిజ్య అవసరాల కోసం, జీవ జాతుల సర్వే లేదా జీవ వనరుల వినియోగం కోసం అందిన అభ్యర్థనలను పరిష్కరిస్తూ ఆయా వనరుల వినియోగాన్ని క్రమబద్ధీకరించడం.

జీవవైవిధ్య చట్టానికి సంబంధించిన నిబంధనలను అమలు పరచటానికి అవసరమైన విధంగా లేదా రాష్ట్ర ప్రనభుత్వం నిర్దేశించిన ఇతర విధులను నిర్వర్తించడం.

ఇందుకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం 2014లో రాష్ట్ర జీవవైవిధ్య మండలిని ఏర్పాటుచేసి జీవవైవిధ్య నియమావళి - 2015ని రూపొందించింది. దీని ప్రకారం జీవ వనరుల సేకరణ మరియు వినియోగానికి సంబంధించిన కార్యకలాపాలపై నియంత్రణ, స్థానిక సంస్థల పరిధిలో జీవవైవిధ్య వారసత్వ స్థలాల గుర్తింపు, నిర్వహణ మొదలగు విధులను రాష్ట్ర జీవవైవిధ్య మండలి చేపడుతుంది.

జీవవైవిధ్య చట్టం - 2002లోని 41వ విభాగం క్రింద చెప్పబడిన విధంగా, ప్రతి స్థానిక సంస్థ తన అధికార పరిధిలో ఒక జీవవైవిధ్య యాజమాన్య కమిటీని ఏర్పాటు చేయాలి. ఆ ప్రకారంగా జిల్లా ప్రజాపరిషత్, మండల ప్రజాపరిషత్, గ్రామ పంచాయితీ స్థాయిలో, అలాగే పురపాలక సంస్థ మరియు నగర పాలక సంస్థల స్థాయిల్లో జీవవైవిధ్య యాజమాన్య కమిటీలను ఏర్పాటు చేయవలసి ఉంటుంది.

సుసంపన్నమైన జీవవైవిధ్యం కలిగిన జీవావరణ వ్యవస్థలు: అరుదైన కొన్ని ప్రాంతాలకే పరిమితమైన లేదా అంతరించిపోయే ప్రమాదం వున్న జాతులు; సాగు చేయబడే పంటల మూల జాతులు; శిలాజ లభ్యత గల ప్రాంతాలు మొదలైన ప్రత్యేక ఉనికి కలిగిన భౌగోళిక ప్రదేశాలను జీవవైవిధ్య వారసత్వ స్థలాలుగా గుర్తించవలసి ఉంది.


## తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య మండలి

6వ అంతస్తు, చంద్రవిహార్, ఎం.జె. మార్కెట్ రోడ్, నాంపల్లి,

హైదరాబాద్-500 001. **ఫోన్: 040-24602345.**

ఈమెయిల్: telanganabiodiversity@gmail.com | www.tsbiodiversity.org